క్లుప్తంగా

అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు



ఒడిబియ్యం పోస్తున్న భక్తులు

యైటింక్లయిన్‌కాలనీ: వరలక్ష్మీవ్రతం పురస్కరించుకొని రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ శ్రీఅయ్యప్ప స్వామి ఆలయంలోని అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు అమ్మవారికి ఒడిబియ్యంతో పాటు చీర, గాజులు, పూలు, పండ్లు సమర్పించారు. ఆలయ అర్చకులు దేవ్‌ప్రకాశ్ పాండే భక్తులకు హారతి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి సతీమణి లక్ష్మి, లత, రమాదేవి, సత్య, పద్మ పాల్గొన్నారు.

క్విట్ ఇండియా దినోత్సవం

జ్యోతినగర్: క్విట్ ఇండియా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రేమ చారిటబుల్ ట్రస్ట్, పర్‌ఫెక్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆవరణలో ట్రస్ట్ వ్యవస్థాపక-అధ్యక్షులు, సామాజిక కార్యకర్త దాసరి స్వప్న, మహేశ్ శుక్రవారం స్వాతంత్య్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. ట్రస్ట్ సభ్యులు ఎ.శ్రీనివాస్, డి.కిరణ్‌కుమార్, కె.రాజు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి



అన్వర్‌ను సన్మానిస్తున్న దుద్దిళ్ల శ్రీనుబాబు

కమాన్‌పూర్: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన సయ్యద్ అన్వర్‌ను శుక్రవారం ఆయన సన్మానించారు. కాంగ్రెస్ మండల నాయకులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న మేకల మల్లేశం

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 23వ డివిజన్ ఖాజీపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న సీసీరోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ నాయకులు మేకల మల్లేశం పనులు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ చొరవతో గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, సీసీ రోడ్లు నిర్మించేందుకు రూ.కోటి బడ్జెట్ కేటాయించారని తెలిపారు. గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించినందుకు ఎమ్మెల్యేకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. 23వ డివిజన్ అధ్యక్షుడు మేకల మల్లేశ్, జిమ్మిడి మల్లేశ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన



ఆయిల్‌బాల్స్ వేస్తున్న సిబ్బంది

కాల్వశ్రీరాంపూర్: పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉండవచ్చని ఎంపీడీవో పూర్ణచందర్‌రావు అన్నారు. మండలంలోని పెగడపల్లి, లక్ష్మీపురం గ్రామాల్లో శుక్రవారం డ్రైడే కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆయా గ్రామాల్లో డ్రైనేజీల్లో సిల్టు తొలగించి, మురికి గుంతల్లో ఆయిల్‌బాల్స్ వేసి బ్లీచింగ్ చల్లారు. ఎంపీవో ఆరిఫ్ హుస్సేన్, కార్యదర్శులు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించాలి

మంథని: బీసీ సామాజిక వర్గానికి స్థానిక సంస్థలతో పాటు చట్టసభల్లోనూ 42శాతం రిజర్వేషన్ అమలు చేయాలని బీసీ సంఘం నాయకుడు, మంథని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గోటికార్ కిషన్ కోరారు. శాసన సభలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తే ఉలుకు పలుకు లేకుండా ఉండడం శోచనీయమన్నారు. కేంద్రం తీరు రాష్ట్ర సమాజాన్ని అవమాన పరిచేలా ఉందన్నారు.

వైభవం.. వరలక్ష్మీవ్రతం



సుల్తానాబాద్‌లో..



పెద్దపల్లిరూరల్: ట్రినిటి పీజీ కాలేజీలో..



ఓదెల: కొలనూర్‌లో..



కాల్వశ్రీరాంపూర్: మంగళహారతి ఇస్తున్న మహిళలు



ధర్మారంలో..

శ్రావణ శుక్రవారం సందర్భంగా జిల్లావ్యాప్తంగా వరలక్ష్మి వ్రతం మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. అమ్మవారికి ఇష్టమైన పసుపు, కుంకుమలతో పాటు పలు రకాల పువ్వులతో నైవేద్యం సమర్పించారు. అనంతరం మహిళలు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పలు ఆలయాల్లో మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. ఇళ్లల్లో అమ్మవారిని అలంకరించి ఇంటిల్లిపాది సమక్షంలో వరలక్ష్మి వ్రతంలో పాల్గొన్నారు. ప్రత్యేక పీఠంపై అమ్మవారిని ప్రతిష్ఠించి అలంకరించారు. దూప, దీప, ఫలాలు, పుష్పాలు, నైవేద్యాలు సమర్పించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పూజల అనంతరం మహిళలు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు.



ఎలిగేడు: వాయినం ఇచ్చుకుంటున్న మహిళలు

బీజేపీ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు



యైటింక్లయిన్‌కాలనీ: జీఎంకు రాఖీ కడుతున్న కందుల సంధ్యారాణి



జ్యోతినగర్: రాఖీ కడుతున్న హిందూ ఐక్యవేదిక నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ బీజేపీ పట్టణ అధ్యక్షుడు ఆకుల శశి కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. బీజేపీ రామగుండం ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి నాయకులతో కలిసి ఆర్జీ-2 ఏరియా జీఎం వెంకటయ్యకు, గోదావరిఖని టూటౌన్ పోలీస్ సిబ్బందికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కాలనీలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు రాఖీ కట్టి రక్షాబంధన్ విశిష్టతను వివరించారు. బీజేపీ సీనియర్ నాయకులు మూకిరి రాజు, అపర్ణ, కుమార్‌గౌడ్, లింగం నాయక్, అనిల్‌కుమార్, పాషా, శ్రీనివాస్, సాగర్, నాగేందర్ పాల్గొన్నారు.

ఎన్టీపీసీలో రక్షాబంధన్

జ్యోతినగర్: నాకు నీవు రక్ష..నీకు నేను రక్ష.. మనందరం దేశానికి రక్ష అని హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు జరుపుకున్నారు. ఎన్టీపీసీ రామగుండం మేడిపల్లి రోడ్‌లో హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం వ్యాపార, వాణిజ్య వర్గాల యజమానులకు రాఖీ కట్టారు. చైర్మన్ రావికంటి వరప్రసాద్, రాజు, అనిల్, రాకేశ్‌కుమార్, శ్రీధర్, ఉదయ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

అంతర్జాతీయ ఖోఖో క్రీడాకారుని మృతికి నివాళి



నివాళి అర్పిస్తున్న రవీందర్

సుల్తానాబాద్: భారత ఖోఖో జట్టు మాజీ క్రీడాకారుడు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన సారంగపాణి మృతి యావత్ ఖోఖో క్రీడాకారులకు తీరని లోటని ఎస్‌జీఎఫ్ మాజీ సెక్రటరీ అంతటి శంకరయ్య, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్ అన్నారు. సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలోని ఖేలో ఇండియా ఖోఖో సెంటర్‌లో శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. 1996లో కలకత్తాలో జరిగిన తొలి ఏసియా ఖోఖో పోటీల్లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించి బంగారు పతకం సాధించారని గుర్తు చేశారు. స్పోర్ట్స్ బాధ్యులు అమిరిశెట్టి తిరుపతి, బైరగోని రవీందర్, సిలివేరి మహేందర్, ఆలేటి సంపత్, తాండ్ర ప్రణయ్, కాల్వల వెంకటేశ్, ఖేలో ఇండియా ఖోఖో సెంటర్ కోచ్ గెల్లు మధుకర్ యాదవ్, ఇక్బాల్, అజ్జు, రాజేశ్, అంజన్ కుమార్, అమిరిశెట్టి రాకేశ్, దొడ్ల దేవేందర్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

• అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీలు సీజ్

మంథనిరూరల్: మంథని మండలం కన్నాల నుంచి జగిత్యాలకు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు టిప్పర్ లారీలు, రెండు జేసీబీలను సీజ్ చేసినట్లు ఎస్సై రమేశ్ తెలిపారు. అనుమతులు లేకుండా గోదావరి నది నుంచి ట్రాక్టర్లతో కన్నాలలోని మల్లయ్య ఇటుక బట్టీకి ఇసుక తరలించి నిల్వ చేశాక జగిత్యాలకు రవాణా చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందుకు కారణమైన జగిత్యాలకు చెందిన వాసం సతీశ్, సెంటనరీకాలనీకి చెందిన ముష్కి రాజ్‌కుమార్, మైదంబండకు చెందిన సంతోష్, రాయపట్నం ప్రాంతానికి చెందిన తనుగుల మహేశ్, జగిత్యాలకు చెందిన తన్నీరు మల్లికార్జున్, లద్నాపూర్ గ్రామానికి చెందిన పొట్ల రాజశేఖర్, కన్నాలకు చెందిన పొయిల భాస్కర్‌తోపాటు లారీ, ఇసుక బట్టీ యజమాని పిక్కల మల్లయ్యపై కేసు నమోదు చేశామని వివరించారు.

• సంఘీభావ నిధి సేకరణ

రామగుండం: అమెరికా నిర్బంధానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న క్యూబా దేశ ప్రజలకు అండగా నిలవాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆగస్టు 10వ తేదీ వరకు సంఘీభావ నిధి సేకరించాలని నిర్ణయించినట్లు సీఐటీయూ ప్రతినిధులు ఎం.రామాచారి, గీట్ల లక్ష్మారెడ్డి, భిక్షపతి తెలిపారు. శుక్రవారం స్థానిక రైల్వే షెడ్, ఐటీసీ, హెచ్‌పీసీఎల్ ఇంధన డిపో కార్మికుల నుంచి నిధి సేకరణ చేసినట్లు వారు పేర్కొన్నారు.

• రొంపికుంటలో చేనేత దినోత్సవం

కమాన్‌పూర్: మండలంలోని రొంపికుంటలో గురువారం రాత్రి చేనేత దినోత్సవం పద్మశాలీ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. పద్మశాలీ కుటుంబాల పిల్లలను, వృద్ధులను సన్మానించారు. సంఘం మండల అధ్యక్షులు కుందారపు బాపు, కొలిపాక సత్తయ్య, గుండేటి రాజేశ్, ఎల్లె రామ్మూర్తి, తాటికొండ శంకర్, కొలిపాక సారయ్య, బండారి సదానందం పాల్గొన్నారు.

• ఆర్టీసీ బస్సును ఢీకొన్న బొలెరో

గోదావరిఖని: స్థానిక బస్టాండ్ సమీపంలో శుక్రవారం ఆర్టీసీ బస్సును బొలెరో వాహనం ఢీకొంది. బస్సును దాటబోతున్న సమయంలో ఈ సంఘటన జరిగి బొలెరో ముందుభాగం దెబ్బతింది. ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు.

• రాఖీ పండుగకు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలి

గోదావరిఖని: రాఖీ పండుగకు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని శుక్రవారం సంస్థ డైరెక్టర్(పా) గౌతం పొట్రూకు టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి వినతిపత్రం అందజేశారు.

• గ్యాస్ సిలిండర్‌లో మంటలు

గోదావరిఖని: స్థానిక లక్ష్మినగర్ నుంచి మేదరిబస్తీ రోడ్డులో శుక్రవారం గ్యాస్ సిలిండర్‌లో మంటలు లేచాయి. మంటలతో ఉన్న గ్యాస్ సిలిండర్‌ను రోడ్డుపై పడేయడంతో రోడ్డు వెంట వెళ్లే ప్రజలు, వాహనదారులు, షాపుల యాజమానులు ఆందోళనకు గురయ్యారు. చుట్టుపక్కల వారు స్పందించి వెంటనే తడి గోనెసంచులు వేయడంతో మంటలు నిలిచిపోయాయి. కాగా గ్యాస్ రీఫిల్లింగ్ చేసే క్రమంలో సంఘటన జరిగినట్లుగా స్థానికులు చెప్తున్నారు.

• 11న నులిపురుగు నివారణ మాత్రల పంపిణీ

ధర్మారం: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని 11న ఏర్పాటు చేసిన మాత్రల పంపిణీని అర్హులందరూ వినియోగించుకోవాలని మండలంలోని నందిమేడారం వైద్యాధికారి అనుదీప్ కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 1 నుంచి 19ఏళ్ల వయస్సు గల వారందరూ ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని సూచించారు.

• అలాట్ చేసిన క్వార్టర్ ఇప్పించాలి

యైటింక్లయిన్‌కాలనీ: ఆర్జీ-2 ఏరియా వకీల్‌పల్లి గనిలో ఫిట్టర్‌గా విధులు నిర్వహిస్తున్న మచ్చ రాజశేఖర్ అనే సింగరేణి కార్మికుడికి గత నెలలో నిర్వహించిన క్వార్టర్స్ కౌన్సెలింగ్‌లో టీ2-1386 క్వార్టర్‌ను అలాట్ చేశారు. కానీ ఇప్పటి వరకు క్వార్టర్ ఇవ్వడం లేదని ఏఐటీయూసీ యూనియన్ సెంట్రల్ సెక్రటరీ కందుకూరి రాజారత్నం అన్నారు. కాలనీ యూనియన్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సదరు కార్మికుడు అనేక సార్లు పర్సనల్ అధికారులను కలిసి మొర పెట్టుకున్నా క్వార్టర్ విషయంపై స్పందన లేకపోడం దారుణమన్నారు. సింగరేణి యజమాన్యం స్పందించి రాజశేఖర్‌కు అలాట్ చేసిన క్వార్టర్‌ను వెంటనే ఇప్పించాలని కోరారు.

• బిహార్‌లో ఓట్ల తొలగింపుపై నిరసన

మంథని: బీహార్‌లో బీజేపీ ప్రభుత్వం ఎన్నికల కమిషన్‌తో కుమ్మక్కై 64 లక్షల ఓట్లను తొలగించడం సరికాదని సీపీఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య ఆరోపించారు. శుక్రవారం మంథనిలో వారు నిరసన తెలిపారు. నాయకులు బూడిద గణేశ్, మంథని లింగయ్య, గొర్రెంకల సురేశ్, బావు రవి, నక్క శేఖర్ పాల్గొన్నారు.

మందులు అంబాటులో ఉంచాలి



తనిఖీ చేస్తున్న డాక్టర్ అన్నప్రసన్నకుమారి

ఓదెల: అత్యవసర సేవలు అందించే 108 వాహనాల్లో మందులు అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి అన్నప్రసన్నకుమారి సూచించారు. ఈమేరకు 108 వాహనం తనిఖీ చేశారు. ఆక్సిజన్, సెలైన్‌లపై ఆరా తీశారు. ప్రాజెక్టు మేనేజర్ జనార్దన్, ప్రతినిధులు కుమారస్వామి, మహేందర్, మదన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మాదన నారాయణ వర్ధంతి



నివాళి అర్పిస్తున్న నాయకులు

గోదావరిఖని: సీపీఐ నేత మాదన నారాయణ వర్ధంతి శుక్రవారం స్థానిక భాస్కర్‌రావుభవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లాగౌడ్, సీపీఐ నగర కార్యదర్శి కనకరాజు, నాయకులు సంకె అశోక్, మాదన మహేశ్, రంగు శ్రీను పాల్గొన్నారు.

కులగణనపై కేంద్రం సానుకూలంగా ఉంది

గోదావరిఖని: కులగణనపై కేంద్రం సానుకూలంగా ఉందని సింగరేణి బీసీ ఎంప్లాయిస్ నాయకులు అన్నారు. ఢిల్లీలో శుక్రవారం జరిగిన ఓబీసీ రిజర్వేషన్ డే సెమినార్‌లో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయి నేతలు పాల్గొని కేంద్ర ప్రభుత్వం కులగణన అతిత్వరలో చేపట్టాలనే విషయంలో ఆలోచిస్తోందని చెప్పినట్లు పేర్కొన్నారు. అలాగే ఓబీసీ జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ అమలు పర్చాలని, దీనికి అన్నివిధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. సింగరేణి బీసీ ఎంప్లాయిస్ నాయకులు దీటి చంద్రమౌళి, కోలా శ్రీనివాస్, పెంచాల తిరుపతి, నాగెల్లి సాంబయ్య, దేవా శ్రీనివాస్, నూనె శ్రీనివాస్ పాల్గొన్నారు.

దివ్యాంగుల బహిరంగ సభ విజయవంతం చేయండి

రామగుండం: హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఈనెల 13న పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ తలపెట్టిన దివ్యాంగుల, వృద్ధుల, వితంతువుల భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని అంబేద్కర్ యువజన సంఘం నియోజకవర్గ ఇన్‌చార్జి గంగాప్రసాద్ కోరారు. పట్టణంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత దివ్యాంగులకు రూ.6,016, వితంతువులకు రూ.4,016 పెన్షన్ అందిస్తామని ఇచ్చిన హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. దివ్యాంగులు మాచర్ల తిరుపతి, జాఫర్, సుదమల్ల రామస్వామి, శంకర్, తిరుపతి, బుసిపాక రాంచందర్, మల్లేశ్, మహేశ్ ఉన్నారు.

ఆస్ట్రేలియాలో సామూహిక వరలక్ష్మీవ్రతం



సామూహిక వరలక్ష్మీవ్రతంలో పాల్గొన్న మహిళలు

కాల్వశ్రీరాంపూర్: ఆస్ట్రేలియా దేశంలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల మహిళలు శుక్రవారం సామూహిక వరలక్ష్మీవ్రతం చేశారు. పట్టువస్త్రాలు ధరించిన మహిళలు.. అమ్మవారికి భక్తిశ్రద్ధలతో వ్రతం ఆచరించారు. ముత్తయిదువలు పసుపు, కుంకుమ, గంధం అలంకరించుకున్నారు. పండ్లు, తాంబూలం వాయినంగా ఇచ్చారు.



జ్యోతినగర్: కార్పొరేషన్‌లో 100రోజుల కార్యాచరణ ప్రణాళిక కేవలం ఫొటో షూట్లకే పరిమితమైందని స్థానికంగా విమర్శలు వినిపిస్తున్నాయి. రామగుండం కార్పొరేషన్ రాజీవ్ రహదారి తహసీల్దార్ కార్యాలయం రోడ్డుపై ఉన్న బస్‌షెల్టర్ వద్ద చాలారోజులుగా బురదపేరుకుపోయి ప్రయాణికులకు అసౌకర్యంగా ఉంది. అధికారులు ప్రధాన రాజీవ్ రహదారి పక్కన ఉన్న బురదే కనిపించడం లేదు. ఇక వీరికి కాలనీల్లో ఉన్న పారిశుధ్యం ఎలా తెలుస్తుంది అని పలువురు చర్చించుకుంటున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

సింగరేణి వార్తలు

కార్మికులకు 35శాతం లాభాల వాటా చెల్లించాలి



మాట్లాడుతున్న తుమ్మల రాజారెడ్డి

గోదావరిఖని: సింగరేణి సంస్థ 2024-25లో సాధించిన వాస్తవ లాభాలను ప్రకటించి అందులో 35శాతం కార్మికులకు వాటాగా చెల్లించాలని సీఐటీయూ అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి డిమాండ్ చేశారు. జీడీకే-2వ, జీడీకే-11వ గనిపై శుక్రవారం ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. ఆర్థిక సంవత్సరం ముగిసి ఐదునెలలు గడుస్తున్నా లాభాలు ప్రకటించకపోవడం దారుణమన్నారు. ఈ విషయంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. సీబీఎస్‌ఈ సిలబస్ స్కూల్ ఏర్పాటు చేసి విద్యార్థులు స్కూల్‌కు వెళ్లేందుకు కనీసం బస్సు సౌకర్యం కల్పించలేని పరిస్థితిలో యాజమాన్యం ఉందన్నారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు యూనియన్‌లో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం గని మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు ఆరెపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్, తోట నరహరిరావు, ఆసరి మహేశ్, వంగల రామన్న, పి.శ్రీనివాసరావు, అనబోయిన శంకర్, బూర్గుల రాములు, వంగల శివరామిరెడ్డి, జి.దుర్గాప్రసాద్, పిండం సమ్మయ్య, తిప్పారపు రాజు, జంగాపల్లి మల్లేశ్ పాల్గొన్నారు.

సమస్యల వలయంలో సింగరేణి స్కూల్



సమస్యలు తెలుసుకుంటున్న సీఐటీయూ నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి చరిత్రలోనే మొదటిసారిగా సీబీఎస్‌ఈ సిలబస్‌లో విద్యా బోధనకు ఆర్జీ-2 ఏరియా యైటింక్లయిన్‌కాలనీ సెక్టార్-3 సింగరేణి పాఠశాలను ఎంపిక చేశారు. రూ.కోట్లు ఖర్చు చేసి సౌకర్యాలు కల్పించామని యజమాన్యం అంటున్నప్పటికీ కనీసం విద్యార్థులను తీసుకొచ్చే బస్సు బిల్లులు కట్టలేని పరిస్థితి నెలకొందని కార్మిక కుటుంబాలు వాపోతున్నాయి. విద్యాబోధన ప్రారంభించి మూడు నెలలు కావస్తున్నా సరైన ఉపాధ్యాయులు లేక పాఠాలు బోధించడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్కూల్‌లో 960 మందికి దాదాపు 400మంది విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించారు. పోతన కాలనీ, అల్లూరు మీదుగా ఒక ట్రిప్, కాలనీలో ఒక ట్రిప్, కమాన్‌పూర్ మీదుగా ఒక ట్రిప్ ఒకే బస్సులో ఇలా మూడు ట్రిప్పులు పిల్లలను పాఠశాలకు తీసుకురావాల్సి ఉంది. 10నెలల నుంచి బస్సు బిల్లులు చెల్లించకపోవడంతో గురువారం సదరు బస్సు కాంట్రాక్టర్ బస్సు నిలిపివేశారు. దీంతో కార్మికులు వారి డ్యూటీలు వదిలేసి బైక్‌లపై వారి పిల్లలను స్కూల్లో దింపాల్సిన పరిస్థితి వచ్చిందని తల్లిదండ్రులు చెప్తున్నారు. విషయం తెలుసుకున్న సీఐటీయూ ఆర్జీ-2ఏరియా బ్రాంచ్ సెక్రటరీ కుంట ప్రవీణ్ కుమార్ నాయకులతో కలిసి సింగరేణి పాఠశాలను సందర్శించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సీబీఎస్‌ఈ స్కూల్ వచ్చిందని ఆనందించే లోపే సమస్యలు రావడంపై తల్లిదండ్రులు వారి పిల్లల భవిష్యత్ విషయంలో ఆందోళ చెందుతున్నారని నాయకులు వాపోయారు. అధికారుల పర్యవేక్షణ లోపంతోనే సమస్యలు తలెత్తుతున్నట్లు వారు ఆరోపించారు. ఈ విషయంపై సింగరేణి యాజమాన్యం స్పందించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నాయకులు వినయ్, వెంకన్న, రాంప్రసాద్, సారంగం, భూమయ్య, తిరుపతి, శ్రావణ్, వినయ్ రాజ్, రాకేశ్, రమేశ్ పాల్గొన్నారు.


సింగరేణి కార్మికులకు లాభాల వాటా ప్రకటించాలి



వినతిపత్రం ఇస్తున్న సీఐటీయూ నాయకులు

రామగిరి: సింగరేణి సంస్థ 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన లాభాల వాటా ప్రకటించి 35శాతం కార్మికులకు అందజేయాలని సీఐటీయూ ఆర్జీ-3 సెక్రటరీ డి.కొమురయ్య డిమాండ్ చేశారు. ఓసీపీ-2 ప్రాజెక్టు అధికారి వెంకటరమణకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ప్రతీ సంవత్సరం మేలో అందజేయాల్సిన లాభాల వాటాను ఇప్పటి వరకు ప్రకటించలేదన్నారు. వాస్తవ లాభాలు ప్రకటించి 35శాతం కార్మికుల వాటా వెంటనే చెల్లించాలన్నారు. నాయకులు వెంకటేశ్వర్లు, వేణుగోపాల్, రమణారెడ్డి, మల్లికార్జున్, కుమార్, మీనయ్య పాల్గొన్నారు.

రాయదండిలో తాటిచెట్టుపై పిడుగు



రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని రాయదండిలో శుక్రవారం రాత్రి తాటిచెట్టుపై పిడుగు పడింది. తాటిచెట్టుకు మంటలు వ్యాపించి కాలిబూడిదైంది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. భారీ పిడుగు పడడంతో గ్రామస్తులు ఒక్కసారిగా భయాందోళనలకు గురయ్యారు.